www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 21 మార్చి 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



హాస్టళ్లకు ఇన్వర్టర్ల అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఉన్న 33 సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, 22 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహాలకు గాడిమొగ రిలయన్స్ ఇండస్ట్రీస్ సహకారంతో 55 ఇన్వర్టర్లను తొలివిడతలో సమకూర్చామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు సోమవారం వాటిని కలెక్టర్ చేతుల మీదుగా వసతిగృహ అధికారులకు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో ఆయా వసతిగృహాల్లో వీటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీటి ద్వారా విద్యుత్ అంతరాయాలకు చాలావరకూ చెక్ పెట్టే వీలుంటుందన్నారు. వీటిని జాగ్రత్తగా ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి ధ్యానచంద్ర, డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబు, రిలయన్స్ ఇండస్ట్రీస్ సిఎస్ఆర్ మేనేజర్ పి.సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులపై ఆగ్రహజ్వాల

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల నిర్బంధం నిరసనగా ధర్నాలు, రాస్తారోకోలు

ప్రజాశక్తి - యంత్రాంగం

'చలో విజయవాడ' పిలుపు నేపథ్యంలో అంగన్‌వాడీలు, సిఐటియు, వామపక్షాల నాయకులను పోలీసులు నిర్బంధం చేశారు. పలువురిని అక్రమంగా అరెస్టు చేశారు. **అమలాపురం** అంగన్‌వాడీల అక్రమ అరెస్టును సిపిఎం తీవ్రంగా ఖండించింది. మహిళలని చూడకుండా పోలీసులు విచక్షణ లేకుండా వ్యవహరించడం తగదన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి వారిపై దౌర్జన్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. **రామచంద్రపురం** మండలం ద్రాక్షారామం, యానాం సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ఇఫ్టు ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రాస్తారోకో చేపట్టారు. ప్రజా సంఘాల నాయకులు వి.భీమశంకరం, చింతా రాజారెడ్డి మాట్లాడారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ అరెస్టులను సిపిఎం నాయకులు నూకల బలరామ్ ఖండించారు. **మండపేట** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోలిపల్లి రాణి, మెడిశెట్టి సూర్యకుమారి, రెడ్డి రమణ, వి. నందిని తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేతలు అంగన్‌వాడీలను కలిసి సంఘీభావం తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బూశి భాస్కరరావు, సర్పంచ్ జయలక్ష్మి, టిడిపి నాయకులు పల్లె ఏసు, ఎల్ల మారుతి, కర్రెల ప్రసాద్, బూశి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** నియోజకవర్గంలో ఏ ఉద్యమాలను ఆపలేరని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు, జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు అన్నారు. అంగన్‌వాడీల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు పలువురు పాల్గొన్నారు. అలాగే మలికిపురంలోనూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. **ఐ.పోలవరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల అరెస్టులు అప్రజాస్వామికమన్నారు. నిర్బంధ చర్యల ద్వారా ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. **కాట్రేనికోన** అంగన్‌వాడీల నిర్బంధాన్ని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి విత్తనాల రాంబాబు మాట్లాడారు. కాట్రేనికోన మండలం పోలీస్ స్టేషన్ సిబ్బంది అంగన్ వాడీ కార్యకర్త దుర్గను అరెస్టు చేసి ఆమె ఫోన్ ద్వారా మండలంలో ఉన్న కార్యకర్తలు అందరికి ఫోన్ చేయించుకుని కేకలు వేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టారని రాంబాబు అన్నారు. మహిళా పోలీసులు లేకుండా మగ పోలీసులే కాపాలా పెట్టడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు అనంతలక్ష్మి, దేవి, శ్రీదేవి, తలుపులమ్మ, సుభాషిణి, దుర్గ మహేశ్వరి, మంగదేవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు పి.బేబిగంగారత్నం ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావులకు వినతి పత్రాలు అందజేశారు. జె.భద్రకాళి, పి.పూర్ణ, ఎస్.భారతి, ఎ.లోవకుమారి, ఎస్.ధనలక్ష్మి పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. పలువురు మాట్లాడారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అంగన్‌వాడీ ప్రాజెక్ట్ నాయకులు బేబీ గంగారత్నం, అమూల్యలను ఒక రోజంతా నిర్బంధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.దైవకృప, మరియమ్మ, విజయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.



రాజోలులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



ఐ.పోలవరంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



రామచంద్రపురంలో రాస్తారోకో...



మండపేటలో...

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి 22 మండలాల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీ సర్వే, స్పందన అర్జీలు పరిష్కారం, లంక భూములు సర్వే, ఐదేళ్ల పాటు లీజుకు ఇవ్వడం, సరిహద్దురాళ్లు ఏర్పాటు, రాగిజావ ప్రారంభోత్సవ సన్నద్ధత, ఇత్యాది అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి అన్ని ప్రక్రియలు దశలవారీగా చేపట్టాలన్నారు. మాన్యువల్ డేటాను డిజిటల్ డేటాగా అప్‌లోడ్ చేసేటప్పుడు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి స్థాయిలోను రెవెన్యూ రికార్డుల నవీకరణ డిజిటలైజేషన్ అంశాల్లో క్రాప్ చెక్కులు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యూయేషన్, వివిధ స్థాయిల్లో నోటిఫికేషన్ల జారీ, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు గుర్తింపు సరిహద్దురాళ్లు ఏర్పాటు చేయడం సమీక్షించి పనులు వేగవంతం చేసేందుకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత నివారణ చర్యల్లో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 21న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు. రాగిజావ తయారీపై వీడియోను అన్ని పాఠశాలలకు పంపించామన్నారు. ప్రామాణిక అంశాలను తప్పనిసరిగా పాటిస్తూ రాగిజావ సరఫరా చేయాలని సూచించారు. ఎంపిడిఒలు తమ పరిధిలోని రెండు పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. లంక భూముల సర్వేను వేగవంతం చేసి అర్హులందరికీ ఐదేళ్లపాటు లీజుకు ఇవ్వాలని జెసి ధ్యానచంద్రను ఆదేశించారు. రైతుల భాగస్వామ్యం తో సరిహద్దు రాళ్లు ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్పందన జిల్లా ఆడిట్ బందం కొన్ని అర్జీలు అసంపూర్తిగా పరిష్కరించాలని సూచించిందని అలా కాకుండా సంతృప్తి స్థాయిలో అర్జీల పరిష్కార సరళి నాణ్యతతో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించి ఆరు మాసాలలో 194 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఎస్ఇలు సిహెచ్‌వి.కృష్ణారెడ్డి, కె.చంటిబాబు, గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎం.బాబూరావు, ఇఇ శ్రీనివాస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి విద్యాస్ఫూర్తి పురస్కారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

విద్యారంగంలో 45 వసంతాలు పూర్తి చేసుకుని గుణాత్మక విద్యా వ్యాప్తిలో ఖ్యాతి గడించిన వెంకప్ప నాయుడిని విద్యాస్ఫూర్తి పురస్కారంతో సన్మానించారు. సోమవారం వినయ్‌దుర్గ ఫంక్షన్ హాల్లో మోడరన్ హైస్కూల్ స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు సలాది వెంకప్పనాయుడిని మోడరన్ ఫౌండేషన్ తరపున అధినేతలు జివి.రావు, మంగాదేవి దంపతులు విద్యాస్ఫూర్తి పురస్కారంతో సత్కరించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ ఎం.శ్రీనివాసరావు హాజరయ్యారు. అకడమిక్ ర్యాంకర్స్‌కు, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఉమాదేవి మాట్లాడారు. ఒత్తిడి లేని విద్యను అందించడమే తమ సంస్థ ధ్యేయమన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ రమాదేవి, హెచ్‌ఎం చిట్టిబాబు, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న ఉపాధ్యాయుడు

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఇరుసుమండకు చెందిన శతాధిక వృద్ధురాలు కర్నీడి చంద్రమ్మ(105) సోమవారం మృతి చెందారు. ఆమె కుమారుడు, కుమార్తె, 9 మంది మనుమలు, 19 మంది మునిమనుమలు ఉన్నారు. చంద్రమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



వైద్యపరీక్షలు చేస్తున్న బృందం

మధుమేహంపై అవగాహన

ప్రజాశక్తి - మండపేట

మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని దాని నివారణకు ముందడుగు వేయాలని సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండపేట లయన్స్ క్లబ్ ఆధ్యక్షులు గుండు తాతరాజు ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ ప్రతినిధి దాసరి తిరుమలరావు ప్రారంభించారు. సుగర్ లక్షణాలు, నివారణ, చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురికి సుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కె.వీర్రాజు, బివివి.సత్యనారాయణ, ఎ.శ్రీనివాస్, ఎల్‌వి.నాగేంద్రబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి చెట్లను పేదలకు పంచాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని ఎదురులంక రేవు మొదలుకొని సఖినేటిపల్లి రేవు వరకు పంచాయతీ, ఆర్ అండ్‌బి రోడ్లు, ఇరిగేషన్ కాలువ గట్లు, పంచాయతీ పోరంబోకు భూముల్లో భూస్వాములు చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను వ్యవసాయ కార్మికులకు, పేదలకు దళిత బలహీన వర్గాలకు చెందిన ఒక్కో కుటుంబానికి 20 కొబ్బరి చెట్లు చొప్పున పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుడిపూడి రాఘవమ్మ, సఖిలే సూర్యనారాయణ మాట్లాడారు. 99 సంవత్సరాల లీజు పేరుతో అనేకేళ్లుగా కొబ్బరి చెట్లను కొంత మంది భూస్వామ్య కుటుంబాలు అక్రమంగా అనుభవిస్తున్నాయన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు వీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 1996 తర్వాత 99 సంవత్సరాల లీజు రద్దయిందన్నారు. నాటి నుంచి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి కట్టకుండా ఈ భూస్వామ్య కుటుంబాలు కొబ్బరి చెట్ల ఫలసాయాన్ని అనుభవిస్తున్నారన్నారు. తక్షణం వాటిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఉపాధి హామీ సమస్యలు పరిష్కారం కోసం కషి చేయాలని, రెండు పూటలా పని రద్దు చేయాలని, 200 రోజులు పని కల్పించాలని, రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.వసంత్‌కుమార్ మాట్లాడుతూ ఈ పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.మంగాదేవి, తాడి శ్రీరామ్మూర్తి, బీర వెంకట్రావు, కె.మంగ, భోదశ్రీ, దైవకృప నాయకత్వం వహించారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న పేదలు

కమ్యూనిస్టులు బలపడితేనే దేశ పురోగతి

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - రాజోలు

కమ్యూనిస్టులు బలపడితేనే దేశ పురోగతి, అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలో మతవీరుల వర్ధంతి సభ చవ్వాకుల సూర్యప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అమరవీరుల స్థూపం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభతో కారెం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు, శ్రామికులు, పేద బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆయా వర్గాల ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తాయన్నారు. కమ్యూనిస్టులుంటే తమ ఆటలు సాగవనే భయంతోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎక్కడా ధర్నాలు, నిరసనలు, ప్రశ్నించేవారు లేకుండా అణచివేయాలని కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాద పోకడలతో కూడిన పాలన సాగుతుందన్నారు. అంబేద్కర్ వాదులపై, అభ్యుదయ వాదులపై, యూనివర్సిటీల్లో దాడులు చేయడం ఆందోళనకరమన్నారు. బిజెపి హయాంలో దేశ ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయాయన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గద్దె దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన హెలినా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామ్మూర్తి, బళ్ల పర్వతాలు, ఉదయ్‌కిరణ్, సత్య, రాబాబు, గుబ్బల రాజా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

సిసి రోడ్డు నిర్మాణ పనుల వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

సిసి రోడ్డు పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.ఆనంద్ ఆదేశించారు. జొన్నాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి స్థానిక కాలువ వంతెన వరకు సిసి రోడ్డు పునర్నిర్మాణ పనులకు సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్‌రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం ప్రారంభమైన పనులను డిఇఇ పరిశీలించారు. రూ.17 లక్షలతో ఈ పనులను చేపట్టామన్నారు. ప్రజలు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని చేయ్యేరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గుర్ని అదుపులోనికి తీసుకున్నామని సెబ్ ఎస్ఐ రాజేష్ తెలిపారు. చేయ్యేరు శివారు పండు వారి పేటకు చెందిన పండు కృష్ణ, కొండేపూడి పుష్పకుమార్, కర్రి నాగేశ్వరరావులను అరెస్ట్ చేశామన్నారు. యానాంకు చెందిన కర్రి శంకరరావు పరారీలో ఉన్నాడని తెలిపారు. వారి నుంచి 145 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

బాలార్జునకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - కాట్రేనికోన

పల్లం జెడ్‌పి ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బాలార్జున సత్యనారాయణ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశ్య కళల అకాడమీ, కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ న్యూ ఢిల్లీ, అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక, ఫిలాంత్రోఫిక్ సొసైటీ సంస్థల సౌజన్యంతో ఉగాది నంది 2023 పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పి.శ్రీలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కె.సత్య శైలజ, కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్‌పి.భారతి, శ్రీశ్రీ కళా వేదిక చైర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వైఎస్ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు, కందికుప్ప ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జెబివి.రమణ ఆయనకు అభినందనలు తెలిపారు.

గొల్లపల్లి నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - కొత్తపేట

అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా కొత్తపేట వాసి గొల్లపల్లి డేవిడ్ రాజు నియామకం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. కొత్తపేటకు చెందిన డేవిడ్‌రాజ్ కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేశారు. ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం గోడి గురుకుల బాలుర బాలికల పాఠశాల, కళాశాలలో గుడ్ షీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించారు. ముఖ్య అతిథిగా గుడ్ షీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ప్రముఖ సామాజికవేత్త బొంతు రమణ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరీక్ష సమయాల్లో నిర్దిష్టమైన శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర వసతిగృహాల చైర్మన్ కోట హనుమంతరావు, బాలికల వైస్ చైర్మన్ పొలమూరి మోహన్, ప్రిన్సిపల్స్ నెల్లి సాయిబాబు, ఉమ, కవిత, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందజేస్తున్న రమణారావు

24న మాదిగల చైతన్య యాత్ర

రాజోలు : విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాదిగలను చైతన్య పరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జరిగే ఈ మాదిగల చైతన్యయాత్ర 24న రాజోలు మండలం ములికిపల్లిలో జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ తెలిపారు. సోమవారం రాజోలు తెన్నేటినగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఈతకోట హేమసుందర్‌రాజు, తవిటికి రాజు, ఎం.రత్నకుమార్, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎంఎల్‌ఎలపై దాడి అప్రజాస్వామికం

ప్రజాశక్తి - యంత్రాంగం

శాసనసభలో టిడిపి ఎంఎల్‌ఎలపై దాడిని టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. అయినవిల్లిలో హెచ్‌ఆర్‌డి సభ్యుడు నేదునూరి వీర్రాజు మాట్లాడారు. ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. **ఉప్పలగుప్తం** మండలం గోపవరంలో మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు మాట్లాడారు. అసెంబ్లీలో టిడిపి ఎంఎల్‌ఎలపై దాడులు ప్రజాస్వామికమన్నారు. ఇలాంటి ఘటనలతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. **మండపేటలో** ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడారు. శాసనసభలో సహచర ఎంఎల్‌ఎలపై అధికారపార్టీ ఎంఎల్‌ఎలు దాడి చేయడం ప్రజాస్వామికమన్నారు. జిఒ 1కు వ్యతిరేకంగా, అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ఈ దాడులు చేశారని విమర్శించారు. **రావులపాలెం** టిడిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు మాట్లాడారు. అసెంబ్లీలో అధికార పార్టీ నాయకులు చేసిన దాడి రాష్ట్ర శాసనసభ చరిత్రలోనే చీకటి అధ్యాయం అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రామకృష్ణ, జి.పట్టాభిరామారావు, సిహెచ్.సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే రావులపాలెం మండలం కొమరాజులంకలో పార్టీ సీనియర్ నేత, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల నాగభూషణం ఇంటిపై వైసిపి నేతలు ప్రోద్భలంతో దాడులు జరిగాయన్నారు. మట్టి అక్రమాలను ఎండగడుతున్నందుకు, నియోజకవర్గంలో వైసిపి నేతల అక్రమాలను అడ్డుకుంటున్నందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

ఇళ్ల స్థలాలు అప్పగించాలి

ప్రజాశక్తి - అమలాపురం

భూస్వాముల చేతుల్లో ఉన్న ఇళ్ల స్థలాలను పేదలకు అప్పగించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట అల్లవరం మండలం గోడిలంక పంచాయతీ ప్రజలు నిరసన తెలిపారరు. వారు మాట్లాడుతూ సుమారు 30 ఏళ్ల క్రితం సర్వేనెంబర్ 74లో నిరు పేద దళితులకు ఒక్కొక్కరికి 50 సెంట్ల చొప్పున ప్రభుత్వం డిఫామ్ పట్టాలు అందించిందన్నారు. గోడిలంక గ్రామంలో 8 కుటుంబాలకు చెందిన భూములు భూస్వాములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. వాటిని ఆక్వా చెరువులుగా మార్చుకుని వారు అనుభవిస్తున్నారన్నారు. తక్షణమే విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పచ్చిమాల వసంతకుమార్, కెవిపిఎస్ అల్లవరం మండల అధ్యక్షులు శెట్టిబత్తుల తులసిరావు, గ్రామస్తులు వి.సుబ్బారావు, సిహెచ్. సూర్యనారాయణ, మందపాటి ఆదిలక్ష్మి, కె.ఫణీంద్రబాబు, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఫ్యామిలీ గ్లోరీ

మండపేట : తల్లిదండ్రులపై గౌరవ మర్యాదలు పెంపొందించడంలో భాగంగా ఫ్యామిలీ గ్లోరీ అనే వినూత్నమైన కార్యక్రమాన్ని మండలంలోని తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్లో సోమవారం నిర్వహించామని ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులను స్కూలుకి ఆహ్వానించి విద్యార్థులతో పాదపూజ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్, సి-ఇన్‌ఛార్జి లీలాకృష్ణ, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మండపేట : మండపేట పట్టణంలోని కలువపువ్వు సెంటర్ లో అక్రమ నిర్మాణంపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అమలాపురంలోని స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ కట్టడంపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపల్ కార్యాలయానికి 50 గజాల దూరంలోనే అక్రమ నిర్మాఆణం జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు.

రానున్న ఎన్నికల్లో టిడిపికే పట్టం

అంబాజీపేట(పి.గన్నవరం) : రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపికే పట్టం కట్టనున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు అన్నారు. ముంగండలో టిడిపి విజయోత్సవ సంబరాలను సోమవారం నిర్వహించారు. టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు పితాని రాంబాబు ఆధ్వర్యంలో ఎంపిపి అంబటి భూలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి నాథ్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి మాట్లాడారు. ప్రజలు వైసిపి పాలనలో విసిగి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్.పెద్దిరాజు, ఎం.రామకృష్ణ, జిల్లా నాయకులు మందపాటి కిరణ్‌కుమార్, అనిత, మాజీ సర్పంచ్ ఎన్.దుర్గారావు, పి.వెర్రియ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డు వెంకటసతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



నిందితులతో పోలీసులు

గంజాయి స్వాధీనం : నలుగురు అరెస్టు

ప్రజాశక్తి- గోకవరం

22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి రవాణాపై పోలీసులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు చాకలి రేవు వద్ద నలుగురిని గోకవరం ఎస్ఐ శివనాగు బాబు ఆధ్వర్యంలో అదుపులోనికి తీసుకున్నారు. రాజనగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన పడాల కన్నబాబు, రంపచోడవరం మండలం చిన్నబీరంపల్లి గ్రామానికి చెందిన మలగల బాలరాజు, అడ్డతీగల మండలం భీముడుపాకలుకు చెందిన కొనుతూరి కృష్ణ, గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తడాల నాగరవితేజ్ బైకులపై గంజాయి తరలించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకునా్రను. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివనాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం తహశీల్దారు ఎ.శ్రీనివాస్, విఆర్ఓ వెంకట్రావు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యం

230 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఐ పోలవరం

పాతఇంజరం పంచాయతీ పరిధిలోని యానాం-ఎదుర్లంక వారధి వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 230 మద్యం సీసాలను ఎస్ఐ సిహెచ్.రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు యానాం నుంచి ఆటోలో వీటిని తరలిస్తూ పట్టుబడ్డారు. ఆటోను స్వాధీనం చేసుకొని, నిందితును అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

బెదిరింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

పాఠశాలకు వెళ్లి బెదిరించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 3న కొవ్వూరి ధర్మారెడ్డితో పాటు అతని అనుచరులు చినకొండేపూడి సూర్యచంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు వెళ్లారు. విద్యార్థులను, పాఠశాల బస్సుల డ్రైవర్లు, అటెండర్లను బెదిరించారని సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ ప్రసన్న సీతానగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు కొవ్వూరి ధర్మారెడ్డితో పాటు అతని అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఇఒ

సూర్యచంద్రలో క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రీడా పోటీలను సోమవారం ఎంఇఒ స్వామి నాయక్ జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. అనంతరం ఎంఇఒ స్వామి నాయక్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో అన్ని తరగతుల వారిరనీ జోన్లు వారీగా విభజించి వాలీబాల్, కోకో, కబడ్డీ, పరుగు పందేలు నిర్వహించినట్టు చెప్పారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్టు చెప్పారు. సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించాలని చదువుతో పాటు రెండు రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫణీంద్ర, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పిసినిగంటి వాగుపై కల్వర్టు

వేగంగా అంతర్ జిల్లా రోడ్డు పనులు

ప్రజాశక్తి-కోటనందూరు

రూ.1.80 లక్షలతో కాకినాడ అనకాపల్లి జిల్లాలో మారుమూల ప్రాంతాలను కలుపుతూ నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. తాటిపాక నుంచి ఎస్ఆర్ పేట వరకూ 10.7 కిలోమీటర్ల మేర తారు రోడ్డు వేస్తున్నట్లు ఆర్ అండ్ బి డి ఎ.ప్రకాష్ రావు తెలిపారు. ఎంతో కాలం నుంచి గోతులు రోడ్లతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపిపి లగుడు శ్రీనివాస్, ఇంగుగపల్లి గ్రామ సర్పంచ్ కుంచే అచ్చిరాజు, ఎస్ఆర్ పేట సర్పంచ్ జోగిరాజు, రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా దష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి దాడిశెట్టి రాజా యుద్ధ ప్రాతిపదిగిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిలో ఉన్న పిసినిగంటి వాగుపై రూ.35 లక్షలతో కల్వర్టు నిర్మించారు. దీంతో అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన సుమారు 20 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు.

ప్యారీ సుగర్స్ ఫ్యాక్టరీలో ప్రమాదం

జెసిబి వాహనం టైర్ పేలి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ రూరల్ సూర్యారావుపేట ప్యారీ షుగర్స్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ రూరల్ మండలం జగన్నాథపురం ముత్తానగర్‌కు చెందిన పినపోతు శివకుమార్(29) సూర్యారావుపేట ప్యారీ షుగర్స్ ఫ్యాక్టరీలోని కాంట్రాక్టర్ వద్ద ఆరేళ్లుగా జెసిబి లోడ్ లిఫ్టర్ ట్రాలీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం శివకుమార్ ఎప్పటిలానే విధులకు హాజరయ్యాడు. లిఫ్టర్ ట్రాలీ టైర్‌కు గాలి పెడుతుండగా టైర్ పేలి శివకుమార్ ముఖానికి తగలడంతో అక్కడికక్కడే మతి చెందాడు. ఆయనకు భార్య, 10 నెలల బాబు ఉన్నారు. భార్య రోదిస్తున్న తీరు అందర్నీ కంట తడిపెట్టించింది. సమాచారం అందుకున్న కాకినాడ డిఎస్‌పి పడాల మురళీకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నష్టపరిహారం ఇవ్వాలి : సిఐటియు

ప్యారీ షుగర్స్ పరిశ్రమలో జెసిబి టైరు పేలి మతి చెందిన పినపోతు శివ కుమార్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి.రమణ, కాకినాడ నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి వారు ఫ్యాక్టరీ గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ పరిశ్రమలో గత ఐదు నెలల కాలంలో మూడుసార్లు ప్రమాదాలు జరిగి ఐదుగురు కార్మికులు చనిపోయారన్నారు. అయినా ప్రభుత్వం యంత్రాంగం పరిశ్రమ యాజమాన్యం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలపై పరిశీలన చేసిన తర్వాత మాత్రమే ఫ్యాక్టరీని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి కారణమైన ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు.



ప్రమాదంలో పేలిన టైరు



శివకుమార్ మృతదేహం ...



శివకుమార్ (ఫైల్ ఫొటో)

దివిలిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

దివిలి- చంద్రమాంపల్లి జడ్‌పి హై స్కూల్లో నిర్వహిస్తున్న ఎస్ఎం జిలాని మెమోరియల్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయి. గొత్తిం వెంకట శ్రీనివాసరావు(కోటి) మాట్లాడుతూ సోమవారం జరిగిన పోటీలో దివిలి, తిరుపతి, సామర్లకోట, వాక తిప్ప కబడ్డీ టీములు లీగ్ దశకు చేరుకున్నాయన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కబడ్డీ న్యాయ నిర్ణేతలు భోగిళ్ళ మురళి, దేవి కుమారి, పట్టాభి, వాసు,శ్రీనివాసులను సన్మానించారు. అనంతరం జిలాని కుమారులు రోషన్, అబ్బాస్ లు కబడ్డీ న్యాయ నిర్ణేతలకు టీ షర్ట్ లు, దివిలి కబడ్డీ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు,రాజా సూరిబాబు రాజు, నరాల శెట్టి బాబ్జీరావు, తుమ్మల బాబు, తుమ్మల నాని, కురుమళ్ళ వెంకటనారాయణ, కమ్మిల సుబ్బారావు పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్:

సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏప స్థాయిలో , ఏప వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై దొరబాబు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎఎంసి చైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, వైఎస్సార్ సేవాదళ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బుజ్జి, గ్రామ సర్పంచి మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపిటిసీలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- కరప

కరప గ్రామంలో సోమవారం డిపిఒ ఆర్ విక్టర్ చెత్త నుండి సంపద కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. కరపలో ఏర్పాటుచేసిన షెడ్లను, తాగునీరు, వీధులు పరిశుభ్రతపై పరిశీలించి , సంతప్తిని వ్యక్తం చేశారు. డిపిఒ చెత్తతో సంపద కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వ్యర్థం ఉన్న వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్తగా విభజించి ఆర్గానిక్ ఎరువులు తయారు చేసే విధంగా పంచాయతీలు తయారుకావాలని విక్టర్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, కార్యదర్శి సునీల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు అర్హులైన సంబంధిత సిడిపిఒ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ తెలిపారు. సోమవారం ఎందుకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. ఈ నెలాఖరు లోగా అర్హులైన అభ్యర్థులు జిల్లావ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులకు అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.



కోరంగిని సందర్శిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థుల బృందం పర్యటన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐ.ఐ.ఎఫ్.టి.) ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు సోమవారం తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెంలోని గోదావరి మహాసమాఖ్య ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధిపై తాళ్ళరేవు రచ్చవారిపేటలోని మహిళా సంఘాల ప్రతినిధులతో బృంద సభ్యులు సమావేశం అయ్యారు. మహిళా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సంఘాలు అవలంబిస్తున్న విధానాలను గురించి తెలుసుకున్నారు. అనంతరం బొడ్డు చిన వెంకటాయపాలెం హైస్కూల్‌ను సందర్శించి హైస్కూల్ హెచ్.ఎం. సాయిప్రసాద్‌తో నాడు నేడు ద్వారా ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన మౌలిక అంశాలు, పాఠశాల అభివృద్ధిపై తెలుసుకున్నారు. బృందం వెంట ఏపీఎం సన్యాసిరావు, కామేష్, కె.కుసుమ కుమారి, సిహెచ్ దేవి, విద్యార్థి బందం నాయకులు లక్నోకు చెందిన కిన్‌షుక్ అగర్వాల్ పాల్గొన్నారు.

బ్యాంకులు, ఎటిఎం వద్ద భద్రత పటిష్టం చేయాలి

ప్రజాశక్తి - పెదపూడి

బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లను, నిఘా ఏర్పాటు చేయాలని పెదపూడి ఎస్ఐ వాసు వివిధ బ్యాంకుల మేనేజర్లకు సూచించారు. మండలంలోని గొల్లల మామిడాడ, పెదపూడి, అచ్యుతా పురత్రయం గ్రామాల్లో బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ విభాగాల వారితో ఎస్ఐ వాసు సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకులు, ఏటీఎంలలో అమర్చిన సీసీటీవీలు, అలారం మానిటరింగ్ సిస్టమ్ వర్కింగ్ కండిషన్‌లో ఉండాలని బ్యాంకు అధికారులను కోరారు. ప్రస్తుతం చోరీల ప్రమాదం ఉన్నందున సెక్యూరిటీ గార్డ్, నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు జెఎన్ఎం విద్యార్థిని

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ టబస్సుమ్ ఫరజానా రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం. కె శ్రీదేవి తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్‌లో 220 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా వీటిలో 20 పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యారన్నారు. వీరిలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కూడా ఉండటం తమకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఫరజానాను హెచ్ఎం శ్రీదేవి,గైడ్ టీచర్ జీవీ వి సత్యనారాయణ,ఎన్ నూకరాజు,టి త్రిమూర్తులు,డి మూర్తి తదితరులు అభినందించారు.



ఫరజానాను అభినందిస్తున్న గైడ్ టీచర్

'పోషకాహారం - ఆరోగ్యవంతమైన భారతదేశం'

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏప్రిల్ 3 వ తేదీ వరకు చిరుధాన్యాల ప్రాముఖ్యత - ప్రయోజనం పై నిర్వహించే ప్రచార బ్యానర్ ను సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఒ జి ఉష ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోషకా హారం- ఆరోగ్యవంతమైన భారతదేశం అనే నినాదంతో అన్ని శాఖల సమన్వ యంతో ప్రజలలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ప్రయోజనాలపై విస్తతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రాగి జావ లో పోషకాలు

ప్రజాశక్తి సామర్లకోట

చిరు ధాన్యాలు, ముడి బియ్యం వంటి వాటిని ఆహారంగా చేర్చు కోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించే అవకాశం ఉందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు శ్రీ లక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ లో హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సి.డి.పి.ఓ. జి.ఉష మాట్లాడుతూ, రేపటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న రాగి జావలో పోషక పదార్థాలు వాటి ప్రాధాన్యత వివరించారు. ఆరోగ్య కరమైన సమాజానికి ఫాస్ట్ ఫుడ్,జంక్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండాలి అన్నారు.రానున్న పరీక్ష కాలంలో తేలిక పాటి ఆహారం తీసుకొని ఒత్తిడి లేకుండా ఉండాలన్నారు. హెచ్ఎం సాయి రామకష్ణ మాట్లా డుతూ జగనన్న గోరు ముద్దను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం ఆఫీసర్ ఎస్. విష్ణు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది చంద్ర కళ, నిర్మల, ఉపాధ్యాయులు కె.అరుణ, జి.గోవిందు, వి.రాజు,కే. శ్రీనివాస్, సి హెచ్.లక్ష్మి దుర్గ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

పాఠశాల అభివద్ధి పనులను వేగవంతం చేయాలని నాడు నేడు పథకం డివిజనల్ ఇంజనీర్ డి వెంకట రాజు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో నాడు నేడు ఫేస్ 2 పాఠశాలల హెచ్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో నాడు నేడు పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నాడు నేడు పాఠశాలలకు సంబంధించి పాఠశాల ఖాతాల్లో నగదు జమ చేసిందని, దీనిని దష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో జరిగే అభివద్ధి పనులను వెంటనే ప్రారంభించి రికార్డులను అందించాలన్నారు. మంగళవారం నుండి పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ అందిస్తోందని, దీనిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ ఇందిరాదేవి, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఏపీఎం అనిల్ కుమార్, జేఈ రామ్మోహన్ హెచ్ఎంలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫార్మా విద్యార్థులు యానాం సెల్ డామ్ సందర్శన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు యానాం లో గల సెల్ డామ్ ఫార్మా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ తెలిపారు. ఈ ఫార్మా కంపెనీ సందర్శన ద్వారా వివిధ రకాల ఫర్మేలేషన్ పై అవగాహన పొందడానికి దోహదపడుతుందని అలాగే గ్రాన్యులేషన్,కోటింగ్,క్వాలిటీ కంట్రోల్, తదితర అంశాలపై ప్రత్యక్ష పరిశీలనద్వారా మెరుగైన అవగాహన పొందవచ్చు అని డా. రవి శంకర్ తెలిపారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయ సిబ్బంది డా. కె. రామకష్ణ,టి. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. సుమారు 150మంది విద్యార్థులు ఈ సందర్శనకు వెళ్లారు.

8న కాకినాడ ఐడియల్ స్వర్ణోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

వచ్చే ఏప్రిల్ 8 తేదీన కాకినాడ ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా గోల్డెన్ జూబీ ఉత్సవాలకు ఇందుకు సంబంధించి పూర్వ విద్యార్థులందరూ కళాశాలలో సమావేశమయ్యారు. ఒకరోజు స్పోర్ట్స్ మీట్, మరొక రోజు వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు పూర్వ విద్యార్థులందరి సలహాలు, సూచనలను ఏప్రిల్ 8వ తేదీలోగా వచ్చే ప్రతీ ఆదివారము పూర్వ విద్యార్థులందరూ సమావేశం అవ్వాలని వారంతా తీర్మానించారు.

అంతర్జాతీయ చదరంగం పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఖతార్‌లోని టోయోటా,లెక్సస్ పంపిణీదారైన అబ్దుల్లా అబ్దుల్లాని బ్రదర్స్ ఖతార్ చెస్ అసోసియేషన్ సహకారంతో ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు 7 రోజులపాటు ఖతార్ క్యూసిఏ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఏ ఏ బి ఓపెన్ ఫైడ్- రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో పెద్దాపురం పట్టణానికి చెందిన ముప్పన సాయి సంతోష్ ప్రథమ స్థానంలో నిలిచాడు.22 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో పెద్దాపురం యువకుడు ప్రథమ స్థానం సాధించడం పట్ల పలువురు అతనిని అభినందించారు.



బహుమతి అందుకుంటున్న సాయి సంతోష్

మరింత సమర్థవంతంగా కమాండ్ కంట్రోల్ సెంటర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌సెంటర్ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ స్మార్ట్‌సిటీ సిఈవో, మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. సోమవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణపై స్మార్ట్‌సిటీ కార్యాలయంలో అధికారులు, వివిధ ఏజన్సీలతో సమావేశమై చర్చించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేందుకు తీసుకోవలసిన చర్యలపై వివిధ ఏజన్సీలు, ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఐసిసిసిని స్వయం సమృద్ధితో నిర్వహించేందుకు తీసుకోవల సిన చర్యలపై సూచనలు స్వీకరించి వాటిని వచ్చే స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం అజెండాలోకి తీసుకురావాలని నిర్ణయించారు. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఛైర్మన్, కలెక్టర్ కృతికాశుక్లా దష్టికి తీసుకువెళ్లి తుది నిర్ణయం తీసుకుంటా మన్నారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ వెంకట్రావు, ఆయా ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ వైస్, చైర్మన్ ఉబా జాన్ మోజెస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పారిశుధ్య కార్మికులకు రెండు జతల యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్, కార్మిక సంఘం నాయకుడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

ఆసుపత్రికి సూదులు మాస్కుల అందజేత

ప్రజాశక్తి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో నీడిల్స్ కొడతా అధికంగా ఉండటంతో స్థానిక హెల్పింగ్ యూత్ సభ్యులు నీడిల్స్, 500 మాస్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎం రామ్ లాల్, ఎస్కే ఆలీషా, ట్రస్ట్ సభ్యులు గ్రంధి స్వామి, మద్దుల స్వరూప్ ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

యానాం వార్తలు



ఆర్ఎఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కోఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది

జీతాల బకాయిలు చెల్లించాలని ధర్నా

- కో-ఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - యానాం

తమ 30 నెలల బకాయిలు జీతాలు చెల్లించాలని కోరుతూ స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ యూనియన్ ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాస్ మాట్లాడుతూ తమకు 30 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తామంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కో-ఆపరేటివ్ స్టోర్స్ లాభాల్లో ఉన్న తమ జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. అనంతరం ఆర్ఏఓ మునిస్వామిని కలిసి చర్చించగా ఆయన 15 రోజులు గడువు అడిగారని ఈ లోపు తమ జీతాలు చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో దీంతో నిరసన విరమించామన్నారు. ఈ 15 రోజులు లోపు తమ జీతాలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని సిబ్బంది హెచ్చరించారు. అనంతరం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ అధ్యక్షుడు పొన్నాడ విగ్నేష్‌ను పిలిపించి సిబ్బంది జీతాలపై చర్చిం చారు. కార్యక్రమంలో దూళ్ళ రామకృష్ణ, జాఫర్, రమణ, రెడ్డి సుబ్రమణ్యం, కూనరెడ్డి సూరిబాబు, దేవా తదితరులు పాల్గొన్నారు.

పిడబ్ల్యుడి ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ధర్నా

యానాం నియోజకవర్గానికి సంబంధించి తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలంటూ ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పిడబ్ల్యుడి ఆఫీస్ వద్ద సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పిడబ్ల్యుడి శాఖలో పుదుచ్చేరివ్యాప్తంగా 1311 మంది ఓచర్ పెయిడ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి న్యాయం జరగలేదని,తమకు తక్షణమే శాశ్వత పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్రీ నాగబాబు, అచ్యుత రామరాజు, ఎడ్ల బాలకష్ణ, ఇసుకపట్ల ప్రవీణ్, చీకట్ల శ్రీనివాస్, మన్నే మురళి, ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తక్షణమే రేషన్ కార్డులను పునఃపరిశీలించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్

యానాంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) వారు అధికంగా ఉన్నప్పటికి వారికి ఎటువంటి ప్రయోజనాలు లేని పసుపురంగు రేషన్ కార్డులు ఇవ్వడం వల్ల అర్హులైన వారు అన్యాయానికి గురవుతున్నారని తక్షణం రేషన్‌కార్డులను పున్ణపరిశీలించాలని పుదుచ్చేరి అసెంబ్లీలో సోమవారం ఎంఎల్ఎల గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు.1744 కార్డులకు సంబంధించి ఎరుపురంగు కార్డులుగా మార్పు చేయాలని తాను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఆ విధంగా 2500 రేషన్ కార్డుల్లో పేర్లను, 800 ఎరుపురంగు కార్డులను సైతం తొలగించారన్నారు. దీనిపై రేషన్‌కార్డులను మళ్లీ తనిఖీ చేస్తామని సిఎం రంగసామి, మంత్రి సాయిశర్వణన్ హామీ ఇచ్చారు.

ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

యానాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు (ఔట్సోర్సింగ్) స్టాప్ గ్యాప్ అరేంజ్మెంట్ విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపల్ పి వేలాయుధం ప్రకటనలో పేర్కొన్నారు. మాస్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యా అర్హత కలిగిన అభ్యర్థులు నెలాఖరులోగాలని, అర్హులు తమబయోడేటాను ఆఫీసులో సమర్పించాలని కోరారు.

పేరు మార్పుకు దరఖాస్తుల ఆహ్వానం

యానాంలో వేట నిషేధానికి సంబంధించి మత్స్యకారుల పేరు,బ్యాంక్ అకౌంట్ మార్పుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మత్స్య శాఖాధికారి డి.గౌంతియ్య సోమవారం తెలిపారు. ఈ మేరకు 2023 24 సంవత్సరానికి సంబంధించి, కొత్తగా రేషన్ కార్డు పొందినవారు పేరు, బ్యాంక్ అకౌంట్ మార్పు కోసం ఈనె 24వ తేదీలోపు తగు ఆధారాలతో మత్స్యశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.